# మత్తయి సువార్త 8వ అధ్యాయము

## కుష్ఠరోగిని స్వస్థపరచుట

*(మార్కు 1:40-45, లూకా 5:12-16)*

ఆయన ఆ కొండమీది నుండి దిగివచ్చినపుడు బహు జనసమూహములు ఆయనను వెంబడించెను. 2 ఒక కుష్ఠరోగి వచ్చి ఆయనకు మ్రొక్కి- । ప్రభువా, నీ కిష్టమైతే నన్ను శుద్ధినిగా చేయగలవనెను. 3 అందుకాయన చెయ్యి చాపి వానిని ముట్టి – "నాకిష్టమే, నీవు శుద్ధుడవు కమ్ము" అని చెప్పగా తక్షణమే వాని కుష్ఠరోగము శుద్ధియాయెను. । అప్పుడు యేసు – ఎవరితోను ఏమియు చెప్పకు సుమీ; 4 కాని నీవు వెళ్ళి వారికి సాక్ష్యార్థమై నీ దేహమును యాజకునికి కనపరచుకొని, మోషే నియమించిన కానుక సమర్పించుము" అని వానితో చెప్పెను.

## శతాధిపతి దాసుడు స్వస్థపరచబడుట

*(లూకా 7:1-10 యోహాను 4:43-54)*

5 ఆయన కపెర్నహూములో ప్రవేశించినప్పుడు ఒక శతాధిపతి ఆయన యొద్దకు వచ్చి 6 – ప్రభువా, నా దాసుడు పక్షవాతముతో మిగుల బాధపడుచు ఇంటిలో పడియున్నాడని చెప్పి, ఆయనను వేడుకొనెను. 7 యేసు – "నేను వచ్చి వానిని స్వస్థపరచెదను" అని అతనితో చెప్పగా, ఆ శతాధిపతి – ప్రభువా, నీవు నా యింటిలోనికి వచ్చుటకు నేను పాత్రుడను కాను 8 నీవు మాట మాత్రము సెలవిమ్ము, అప్పుడు నా దాసుడు స్వస్థపరచబడును. 9 నేను కూడా అధికారమునకు లోబడినవాడను ; నా చేతి క్రింద సైనికులున్నారు. నేను ఒకని పొమ్మంటే పోవును, ఒకని రమ్మంటే వచ్చును, నా దాసుని ఈ పనిచేయమంటే చేయును అని ఉత్తరమిచ్చెను. 10 యేసు ఈ మాట విని ఆశ్చర్యపడి, వెంటవచ్చుచున్న వారిని చూచి – "ఇశ్రాయేలులో నెవనికైనను నేనింత విశ్వాసమున్నట్లు చూడలేదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను. 11 అనేకులు తూర్పునుండియు పడమటనుండియు వచ్చి అబ్రాహాముతో కూడను, ఇస్సాకుతో కూడను, యాకోబుతో కూడను పరలోకమందు కూర్చుందురు గాని 12 రాజ్య సంబంధులు (రాజ్య కుమారులు) వెలుపటి చీకటిలోనికి త్రోయబడుదురు; అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయు ఉండునని మీతో చెప్పుచున్నాను" అనెను. 13 అంతట యేసు – "ఇక వెళ్ళుము; నీవు విశ్వసించిన ప్రకారమే నీకు అవును గాక" అని శతాధిపతితో చెప్పెను. ఆ ఘడియలోనే అతని దాసుడు స్వస్థత నొందెను.

## పేతురు అత్తను స్వస్థ పరచుట

*(మార్కు 1:29-34, లూకా 4:38-41)*

14 తరువాత యేసు పేతురింటిలో ప్రవేశించి జ్వరముతో పడియున్న అతని అత్తను చూచి 15 ఆమె చేయి ముట్టగా జ్వరము ఆమెను విడచెను. । అంతట ఆమె లేచి ఆయనకు

ఉపచారము చేయసాగెను. 16 సాయంకాలమైనప్పుడు జనులు దయ్యములు పట్టిన అనేకులను ఆయన యొద్దకు తీసుకొని వచ్చిరి. 17 ఆయన మాట వలన దయ్యములను వెళ్ళగొట్టి రోగుల నెల్లను స్వస్థపరచెను. అందువలన – "నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను" (యెషయా 53:4) అని ప్రవక్త ద్వారా చెప్పబడినది నెరవేరెను.

## శిష్యులు కాగోరిన వారికి పరీక్ష

*(లూకా 9:57-62)*

18 యేసు తన యొద్దనున్న జనసమూహమును చూచి అద్దరికి వెళ్ళవలెనని ఆజ్ఞాపించెను. 19 అంతట ఒక శాస్త్రి వచ్చి – బోధకుడా, నీవెక్కడికి వెళ్ళినను నీ వెంట వచ్చెదనని ఆయనతో చెప్పెను. 20 అందుకు యేసు – "నక్కలకు బొరియలును ఆకాశపక్షులకు నివాసములును కలవు గాని మనుష్య కుమారునికి తలవాల్చుకొనుటకైనను స్థలము లేదు" అని అతనితో చెప్పెను. 21 శిష్యులలో మరియొకడు – ప్రభువా, నేను మొదట వెళ్ళి నా తండ్రిని పాతిపెట్టుటకు నాకు సెలవిమ్మని ఆయనను అడుగగా, 22 యేసు అతని చూచి– "నన్ను వెంబడించుము; మృతులు తమ మృతులను పాతి పెట్టుకొననిమ్ము" అని చెప్పెను.

## తుఫానును నిమ్మళపరచుట

*(మార్కు 4:35-41, లూకా 8:22-25)*

23 ఆయన దోనె ఎక్కినపుడు ఆయన శిష్యులు ఆయన వెంట వెళ్ళిరి. 24 అంతట సముద్రము మీద తుఫాను లేచినందున ఆ దోనె అలల చేత కప్పబడెను. అప్పుడాయన నిద్రించుచుండగా, 25 వారు ఆయన యొద్దకు వచ్చి – "ప్రభువా, నశించుపోవుచున్నాము; మమ్మును రక్షించుము" అని చెప్పి ఆయనను లేపిరి. 26 అందుకాయన – "అల్పవిశ్వాసులారా, ఎందుకు భయపడుచున్నారు" అని వారితో చెప్పి లేచి, గాలిని సముద్రమును గద్దింపగా మిక్కిలి నిమ్మళమాయెను. 27 ఆ మనుష్యులు ఆశ్చర్యపడి – ఈయన ఎట్టివాడో; ఈయనకు గాలియు సముద్రమును లోబడుచున్నవని చెప్పుకొనిరి.

## గదరేనీయ దేశములో దయ్యము పట్టినవారు

*(మార్కు 5:1-20, లూకా 8:26-39)*

28 ఆయన అద్దరి నున్న గదరేనీయుల దేశము చేరగానే దయ్యములు పట్టిన ఇద్దరు మనుష్యులు సమాధులలోనుండి, బయలు దేరి ఆయనకు ఎదురుగా వచ్చిరి. వారు మిగుల ఉగ్రులైనందున ఎవడును ఆ మార్గమున వెళ్ళలేకపోయెను. 29 వారు – దేవుని కుమారుడా, నీతో మాకేమి ? కాలము రాకమునుపే మమ్మును బాధించుటకు ఇక్కడికి వచ్చితివా ? అని కేకలు వేసిరి. 30 వారికి దూరమున గొప్ప పందులమంద మేయుచుండగా 31 ఆ దయ్యములు నీవు మమ్ములను వెళ్ళగొట్టినయెడల ఆ పందుల మందలోనికి పోనిమ్మని ఆయనను

వేడుకొనెను. 32 ఆయన వాటిని పొమ్మనగా అవి ఆ మనుష్యులను వదలిపెట్టి, ఆ పందులలోనికి పోయెను; ఆ మందంతయు ప్రపాతము నుండి సముద్రములోనికి వడిగా పరుగెత్తుకొని పోయి నీళ్ళలో పడి చచ్చెను. 33 వాటిని మేపుచున్నవారు పారిపోయి పట్టణములోనికి వెళ్ళి, జరిగిన కార్యములన్నియు దయ్యములు పట్టిన వారి సంగతియు తెలిపిరి. 34 ఆ పట్టణస్థులందరు యేసును ఎదుర్కొనవచ్చి ఆయనను చూచి తమ ప్రాంతములను విడిచిపొమ్మని ఆయనను వేడుకొనిరి.